ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వాలి

● పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

యాదగిరిగుట్ట : వంగపల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

యాదగిరిగుట్ట, ఏప్రిల్8 : ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు గరిష్ట వేతనం ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ ఆదేశించారు. యాదగిరి గుట్ట మండలంలోని వంగపల్లిలో సోమవారం ఉపాధి హామీ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేసి ఉపాధి హామీ వేతన ఉద్యోగులతో మాట్లాడారు. పనులు చేసే ప్రాంతంలో సౌకర్యాలు అందు బాటులో ఉండటం, 106 మంది కూలీలు పనిచేయడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనితా రామచంద్రన్ మాట్లా డుతూ ప్రతి రోజూ ఉదయాన్నే పనులకు రావాలని కూలీలను ఆదేశించారు. సకాలంలో కూలీలకు వేతనాలు అందజేయాలని అధికా రులకు సూచించారు.

ఆమె వెంట డీఆర్‌డీఏ పీడీ కృష్ణణ్, ఏపీడీ శ్యామల, సురేశ్, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి నిత్య తిరుకల్యాణం

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి నిత్య తిరుకల్యాణో త్సవం శాస్త్రోక్తంగా జరిగింది. సోమవారం ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండ పంలో సుదర్శన నారసింహ హోమం జరి పిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవ జరిపారు. అనంతరం కల్యాణ మండ పంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంట న్నరకు పైగా కల్యాణతంతు నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చ కులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొ లిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాల యంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసిం హులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివా రికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్ర నామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మ వార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానా లయ ముఖమండపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు జరి పించారు. అనుబంధ పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్ఫటిక లింగేశ్వరుడికి మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన నిర్వహించారు. సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఖజానాకు రూ.21,36,071 ఆదాయం సమకూరినట్లు ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ధరల పట్టిక బోర్డు లేకుంటే షాపులు సీజ్..

కొండపైన భక్తులకు విక్రయించే వస్తువుల ధరల పట్టిక బోర్డు లేకుంటే షాపులను సీజ్ చేస్తామని ఆలయ ఈఓ భాస్కర్‌రావు హెచ్చరిం చారు. యాదగిరిగుట్టలో వ్యాపారులు ఇష్టారా జ్యంగా కొబ్బరికాయలను విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఆయన స్పందించారు. వర్తక సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ధరల పట్టిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

రామన్నపేట ఎంపీపీగా బాలమణి

బాలమణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఏప్రిల్ 8 : రామన్నపేట ఎంపీపీగా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పూస బాలమణి గురువారం ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. చౌటుప్పల్ ఆర్డీఓ శేఖ ర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. బాలమణి పేరును సీపీఎం ఎంపీటీసీ బడుగు రమేశ్ ప్రతిపాదించగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రామన్నపేట ఎంపీటీసీ-2 రేహాన్ బలపరి చారు. పోటీలో మిగితావారు ఎవరూ లేకపో వడంతో బాలమణి ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఎంపీపీగా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు వనం హర్షిణి, మడూరి జ్యోతి, గోగు పద్మ, ఏనుగు పుష్ప, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్, కృష్ణ గౌడ్, బాలకిషన్, జమీరొద్దీన్ పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 8 : పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం నిరుపేద ముస్లింలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై సరుకులు అందించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, లయన్స్ క్లబ్ చైర్మన్ దాచేపల్లి ప్రకాశ్ పాల్గొన్నారు

డ్రైనేజీలు లేక ప్రజల ఇక్కట్లు

మురుగు కాల్వను చూపిస్తున్న కాలనీవాసులు

చౌటుప్పల్, ఏప్రిల్ 8 : మున్సిపాలిటీ పరి ధిలోని 18వ వార్డులో ఇండ్ల మధ్య డ్రైనేజీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని కాలనీవాసులు సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. రహదారుల వెంట మురుగు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. మురుగు నీటిలో దోమలు స్వైరవిహారం చేస్తుండడంతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చే శారు. డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు.

పది మూల్యాంకనం పకడ్బందీగా చేపట్టాలి

● కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 8 : ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పదో తరగతి మూల్యాంకనం చేపట్టాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే సూచించారు. సోమవారం భువనగిరి మండలం అనాజి పురం సమీపంలోని దివ్యబాల విద్యాల యంలో జరుగుతున్న పదో తరగతి పరీ క్షల మూల్యాంకనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్యాంకనాన్ని పకడ్బందీగా నిర్వహించా లని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయ ణరెడ్డి ఉన్నారు.

చేనేత కార్మికులకు 10 శాతం సబ్సిడీ ఇవ్వాలి

● జిల్లా చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో వినతి

కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ పూర్ణిమకు వినతిపత్రం అందజేస్తున్న చేనేత జన సమాఖ్య నాయకులు

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 8 : ముద్ర రుణాలు తీసుకున్న చేనేత కార్మికులకు 10 శాతం సబ్సిడీ ఇవ్వాలని జిల్లా చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్ మేనేజర్లకు వినతి పత్రం అందజేశారు. కేంద్రం ప్రకటించిన ముద్ర రుణాలు తీసుకున్న కార్మికులకు బ్యాంక్ ఆడిట్స్ రిపోర్ట్స్ టెక్స్‌టైల్స్‌కు పంప డంతో సబ్సిడీ వచ్చినట్లు అధికారులకు తెలి పారు. కార్యక్రమంలో జిల్లా చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, గౌరవాధ్యక్షుడు వేషాల మురళి, ఉపాధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, కోశాధికారి మిరి యాల నాగార్జున, సభ్యులు ఏలె శ్రీనివాస్, గజ్జెల రామకృష్ణ, వడ్డేపల్లి విష్ణు, ఈపూరి విష్ణు, మహేందర్ పాల్గొన్నారు.

జైభీమ్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 8 : ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించు కుని చేపట్టనున్న జైభీమ్ యాత్ర వాల్‌పోస్ట ర్‌ను సోమవారం మండలంలోని పెంచికల్‌ప హాడ్‌లో జైభీమ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైభీమ్ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు సిలువేరు మధు, ఇటికాల దేవేందర్, ఇరుపాక నర్సింహ, బర్రె నరేశ్, సిలువేరు ఏసు, రంజిత్, రాము, మహేశ్, సాయిలు, జానయ్య, భిక్షపతి, జంగయ్య, బాలరాజు, ఆంజనేయులు, సంజీవ, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

సైనిక శిక్షణ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

బీబీనగర్, ఏప్రిల్ 8 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని రాఘవాపురం సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక శిక్షణ మహిళా కళా శాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడె ట్లు ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సరోజ హాజరై వలంటీర్లు, క్యాడెట్లకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిం చారు. వివిధ రకాల వ్యాధులకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాధాన్యం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు కళాశాల ఆవరణలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్స్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారం భమైందని, ఆసక్తి గల వారు ఏప్రిల్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, ఎన్‌సీసీ ఇన్‌చార్జి డాక్టర్ పుట్ట రూప, వలంటీర్లు,క్యాడెట్లు పాల్గొన్నారు.

పుస్తెలతాడు చోరీ

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 8 : ఇంటిపై కుటుంబ సభ్యులతో కలిసి నిద్రి స్తున్న మహిళ మెడ నుంచి బంగారు పుస్తె లతాడును గుర్తుతెలియని దుండగుడు అప హరించుకెళ్లిన సంఘటన మండలంలోని చీమలకొండూరులో సోమవారం తెల్లవా రుజామున చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లెర్ల రేణుక రోజు మాదిరిగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి డాబాపై పడుకుంది. అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగుడు రేణుక మెడలో ఉన్న 3 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయాడు. ఈ విషయంపై బాధితు రాలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయ గా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతు న్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి హెల్ప్‌లైన్ నంబర్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 8 : తాగునీటి సమస్య పరిష్కారం కోసం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాను జులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి దృష్ట్యా తాగునీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 9398915335కు ఫోన్ చేయాలని సూచించారు.

పక్షుల దాహార్తిని తీర్చేందుకు నీటితొట్లు

రాజాపేట ఎంపీడీఓ కార్యాలయంలో పక్షుల దాహార్తి తీర్చేందుకు నీటితొట్టిలో నీరు పోస్తున్న కార్యాలయ సూపరింటెండెంట్ హరితాదేవి

రాజాపేట, ఏప్రిల్ 8 : రోజు రోజుకూ ఎండలు మండుతుం డడంతో పక్షుల దాహార్తి తీర్చేం దుకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయ ఆవరణలో కార్యాలయ సూపరింటెండెంట్ హరితాదేవి నీటితొట్లను ఏర్పాటు చేశారు. అలాగే కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రం సైతం ఏర్పాటు చేశారు.

ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 : యాదగిరిగుట్ట పీఏసీఎస్‌లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విర మణ పొందిన విశ్రాంత ఉద్యోగికి పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి ఆర్థిక చేయూతని చ్చారు. మండలంలోని మల్లాపురానికి చెందిన విశ్రాంత ఉద్యోగి గోపి పిలుపు భార్య ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసు కున్న పీఏసీఎస్ చైర్మన్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ బీసీ సెల్ మండలా ధ్యక్షుడు కవిడె మహేందర్, బీఆర్ఎస్ నాయ కులు సిరిగిరి సాగర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఉగాది ఉత్సవాలను విజయవంతం చేయాలి

● కొలనుపాక గౌడ ఐక్యసాధన సమితి అధ్యక్షుడు సంతోష్‌గౌడ్

ఆలేరు రూరల్, ఏప్రిల్ 8 : మండలం లోని కొలనుపాకలో కంఠమహేశ్వర, రేణుకా ఎల్లమ్మ ఆలయాల్లో మంగళవారం నిర్వహించే ఉగాది ఉత్సవాలను విజయ వంతం చేయాలని కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు భీమగోని సంతో ష్‌గౌడ్ కోరారు. సోమవారం కొలనుపా కలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ఉదయం పచ్చడి కార్యక్రమం, సాయంత్రం పచ్చడి ఊరేగింపు బుధవారం రోజున వనభోజన కార్యక్రమాలకు గౌడ కులస్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. సోమలింగం, కాళీదాస్, పాండు, నర్సింహులు, సతీశ్ పాల్గొన్నారు.

రైలు నుంచి పడిన వ్యక్తికి తీవ్రగాయాలు

వలిగొండ, ఏప్రిల్ 8 : రైలు నుంచి ప్రమా దవశాత్తు కిందపడిన వ్యక్తి తీవ్రంగా గాయప డిన ఘటన వలిగొండ రైల్వే స్టేషన్ సమీ పంలో సోమవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన పాటిబండ్ల నాగార్జున సికింద్రాబాద్ నుంచి గుంటూరుకు విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తుండగా వలిగొండ సమీ పంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందప డ్డాడు. దాంతో తలకు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయని, బాధితున్ని చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు 108 సిబ్బంది తెలిపారు.

ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

నాగారం, ఏప్రిల్ 8 : ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆటో లారీని ఢీకొన్న ప్రమా దంలో నాగారం మండలం పసునూరు గ్రామానికి చెందిన గొలుసు వేదశ్విని, గొలుసు సంధ్య, గొలుసు మోక్షిత్, కొమ్ము సువర్ణ గాయపడి హైదరాబాద్‌లోని ఆరంజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బాధితులను పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందిం చాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం వారి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అంద జేశారు. ఆయన వెంట నాయకులు తొడుసు లింగయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

పాఠశాలల్లో వాటర్ బెల్ అమలు

● సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి గంట సమయంలో నీళ్లు తాగుతున్న విద్యార్థులు

నకిరేకల్, ఏప్రిల్ 8 : ఎండలు మండిపోతు న్నాయి. శరీరంలో నీటి శాతం త్వరగా తగ్గి పోయి నీరసం వస్తుంది. ఒక్కోసారి వడదెబ్బ బారిన సైతం పడుతుంటారు. వేసవిలో నీరు బాగా తాగాలని వైద్యులు చెబుతూనే ఉంటారు. దీనిని పెద్దలు పాటిస్తారు. కానీ పిల్లల్లో పరిపక్వత ఉండదు. దాహమైనా నీరు తాగకుండా ఉండిపోతారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో పిల్లలు నీరు తాగేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంది. రోజులో పాఠశాల నడిచే సమయంలో మూడుసార్లు వాటర్ బెల్ (నీటిగంట) అమలు చేస్తున్నారు. కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తాగేట్లు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

రోజుకు 16 గ్లాసులు

శరీరానికి సరిపడినంత నీరు అందకపోతే చర్మవ్యాధులు, కిడ్నీలో రాళ్లు ఏర్పడడంతో పాటు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని నిపుణులు, విద్యావంతులు హెచ్చరి స్తున్నారు. విద్యార్థులు రోజుకు 16 గ్లాసులు నీరు తాగితే ఆరోగ్యంతో పాటు, ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. నీటిగంట కార్యక్రమం వల్ల మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నా యని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయ పడుతున్నారు. తమ పిల్లలు బడి నుంచి అల సిపోకుండా వస్తున్నారని విద్యార్థుల తల్లిదం డ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నీటి గంట ఇలా...

- ఉదయం 9 గంటలకు..మొదటి గంట
- 10 గంటలకు ..రెండో గంట
- 11.45 గంటలకు..మూడో గంట

మా పాఠశాలలో అమలు చేస్తున్నాం

పిల్లల్లో నీటి శాతం తగ్గితే డీహైడ్రే షన్ సమస్యలు ఏర్ప డతాయి. దీంతో జ్ఞాపకశక్తి తగ్గడం, చురుకుదనం లేకపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఏకాగ్రతతో పాఠాలు వినరు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి గంటకోసారి నీరు తాగాలని నియమం పెట్టుకున్నాం.

- టి.నర్సింహమూర్తి, ఉపాధ్యాయుడు, ప్రాథమికోన్నత పాఠశాల, పాలెం

గంజాయి పట్టివేత

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 8 : భువనగి రిలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని జిల్లా ఎక్సైజ్ పోలీసులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని దూల్‌పేటకు చెందిన ఆదర్శసింగ్ టీఎస్13ఈ ఎల్0163 నంబర్ గల ద్విచక్రవాహనంపై గంజాయిని తరలిస్తున్నాడు. వాహనాల తని ఖీల్లో భాగంగా మార్గమధ్యంలో పోలీసులు బైక్‌ను పట్టుకున్నారు. నిందితుడి నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు తెలిపారు.

పాఠశాలల్లో ఉగాది వేడుకలు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 8 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలను జరుపుకొన్నారు. ఉగాది పచ్చడి చేసి విద్యార్థులందరికీ పంచారు.

దేదీప్య హైస్కూల్‌లో..

భువనగిరి సిటీ : స్థానిక దేదీప్య హైస్కూ ల్‌లో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉగాది పచ్చడిడిని కరస్పాండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉగాది వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిప డేలా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరిం చారు. ఉగాది పచ్చడి పంపిణీ చేసి నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొ న్నారు.

కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి సిటీ : దేదీప్య స్కూల్‌లో ఉగాది పచ్చడి తాగుతున్న చిన్నారులు

భూదాన్‌పోచంపల్లి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న టీచర్లు

నేడు మోత్కూరులో వినూత్నంగా ఉగాది

మోత్కూరు : మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి ఏటా ఉగాది వేడుకలను వినూత్నంగా జరుపు తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఊరంతా గ్రామదేవతలకు బోనాలు సమ ర్పిస్తారు. రైతులు పశువులు, బండ్లను పరిశుభ్రంగా కడిగి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. అనంతరం గ్రామ దేవతల కరుణ కోసం ఆలయాల చుట్టూ ప్రభబండ్లను తిప్పుతారు. మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ముత్యాలమ్మకు కోళ్లు, మేకలను బలిస్తారు. సాయంత్రం పంచాంగ శ్రవణం వినిపిస్తారు. ఈ పండుగ గ్రామస్తుల్లో పుల్ జోష్ నింపుతుంది. దశాబ్దాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతుందని పురోహితుడు వెంకటరమణశర్మ తెలిపారు.

ఆత్మకూర్(ఎం) : బ్రిలియంట్ పాఠశాలలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

స్థలాన్ని పరిశీలిస్తున్న జిందాల్ సీఈఓ అసిమ్‌కోలి

నడిగూడెం కోటలో భారీ జాతీయజెండా ఏర్పాటుకు స్థల పరిశీలన

నడిగూడెం, ఏప్రిల్ 8 : నడిగూడెం కోటలో జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య సేవలను స్మరించుకునేం దుకు నేషనల్ ఫ్లాగ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కోటలో 70 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దాంతో కోటలో జెండా ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని సోమవారం నవీన్ జిందాల్ స్టీల్ కంపెనీ సీఈఓ, మేజర్ జనరల్ అసిమ్‌కోలి పరిశీలించారు. కార్యక్రమంలో సోల్జర్స్ ఫౌండేషన్ చైర్మన్ కల్నల్ సుంకర శ్రీనివాస్, సభ్యులు రాజేశ్, డాక్రీ, డైరెక్టర్ హిమ బిందు, చరిత్ర పరిశోధకుడు జితేంద్రబాబు పాల్గొన్నారు.